
# ఆగండి ఆలోచించండి!!

యన్నం ఉమాపతి





పురుషోత్తం నా ఆప్తమిత్రుడు. ఇద్దరం ఆంధ్రా బ్యాంక్‌లో కలిసి పని చేస్తున్నాం. పురుషోత్తం గురించి చెప్పుకోవాలంటే అతను చాలా మంచి వాడు.

అతనికి తల్లీ తండ్రీ. ఇద్దరు అన్నలు. ఇద్దరు చెల్లెళ్ళు వున్నారు. ఇద్దరు అన్నలూ పెళ్ళిళ్ళు చేసుకుని వేరు వేరు కాపురాలు పెట్టుకుని ఇంటి బాధ్యతని విస్మరించారు.

పురుషోత్తం ఒక్కడు మాత్రమే కొండంత ఇంటి భారాన్ని మోయటానికి సిద్ధపడ్డాడు.

పురుషోత్తం మొదటి చెల్లెలు బి. ఏ. ఫస్ట్ ఇయర్. రెండో చెల్లెలు ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు.

పురుషోత్తం తన ఇంటి బాధ్యతని ఎంతో సక్రమంగా నిర్వహిస్తూ వచ్చాడు.

చెల్లెళ్ళ చదువులు పూర్తయ్యాయి. మొదటి చెల్లెలు పెళ్ళి పదిహేను వేలు కట్నం యిచ్చి చేశాడు.

రెండు సంవత్సరాలు గడిచింది. మూడో సంవత్సరంలో రెండో చెల్లెలి పెళ్ళి కూడా చేశాడు. చెల్లెళ్ళ పెళ్ళికోసం పురుషోత్తం అప్పు చెయ్యక తప్పింది కాదు.

రెండో చెల్లెలు పెళ్ళి అయిన మర్నాడు పురుషోత్తం మా ఇంటికి వచ్చాడు.

"నిన్నటితో నా బాధ్యతలు అన్నీ తీరిపోయాయి ఈరోజు నాకు ఎంతో ఆనందంగా సంతృప్తిగా వుంది" అన్నాడు పురుషోత్తం.

"అంటే వచ్చే యేడాది నీ పెళ్ళి" అన్నాను.

పురుషోత్తం అదో మాదిరిగా నవ్వాడు.

"ఎందుకు నవ్వుతావ్?" అన్నాను.

"కాకపోతే నాకు పెళ్ళి ఏమిటి?"

"అదేం? పెళ్ళిచేసుకోవా?"

"ముప్పైరెండేళ్ళు వచ్చాయి. ఇంక నాకు పెళ్ళేమిటి?"

"ఉద్ధరించటానికి."

"ఎవర్ని?"

"ఇంతకాలం చెల్లెళ్ళని ఉద్ధరించటానికి పెళ్ళి వాయిదావేస్తూ వచ్చావు. వరుడు దొరకక యెంతరో అమ్మాయిల పెళ్ళిళ్ళు కాకుండా పోతున్నాయి. నువ్వు పెళ్ళి చేసుకుంటే వాళ్ళలో ఒక అమ్మాయికి విముక్తి లభిస్తుంది."

పురుషోత్తం నా మాటల్ని మౌనంగా ఆలకిస్తున్నాడు.

"నేను ఎందుకు చెబుతున్నానో కాస్త ఆలోచించు. నీ చెల్లెళ్ళ పెళ్ళి చెయ్యటానికి నువ్వు ఎంత కష్టపడ్డావు. నువ్వుతిన్నా. తినకపోయినా, వాళ్ళ పెళ్ళిళ్ళు అయితే అంతేచాలు అని ఆరాటపడలేదూ? నువ్వు చూస్తూనే వున్నావుగా. ఎంతమంది తల్లిదండ్రులు తమ కూతుళ్ళ పెళ్ళిళ్ళు కాకపోవటం చూసి విలపించటంలేదు? నీలాంటి ఉత్తముడూ, ఆదర్శపరుడు వున్నాడని తెలిస్తే, ఆడపిల్లల తండ్రులు రెక్కలు కట్టుకుని వాల్తారు."


"ముప్పై రెండేళ్ళు వచ్చాయని పెళ్ళి మానుకుంటున్నావు. ముప్పై యేళ్ళు వచ్చినా తమ పెళ్ళిళ్ళు కాలేదని యెందరో అమ్మాయిలు కుమిలి పోతున్నారు. నువ్వు పెళ్ళి చేసుకుంటే యెన్నో సమస్యల చిక్కుని విడదీసినవాడి వవుతావు."

"ఒక తండ్రి బరువునీ, ఆ అమ్మాయికి విముక్తినీ. ఆమె మూలంగా తన చెల్లెలి పెళ్ళి కూడా కాకుండా వుండిపోవడాన్నీ, నీలాగే ఆ అమ్మాయికి బాధ్యత వహించిన అన్న వుండివుంటే అతని బాధ్యతనీ—ఇందరి సమస్యల్ని తీర్చినవాడివవుతావు" అన్నాను.

పురుషోత్తం తల ఎత్తి నా కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు: "నేను ఇంత దూరం ఆలోచించలేదు. నేను వివాహం చేసుకోవటం ఖాయం."

పురుషోత్తం లాంటి అబ్బాయిలు ఎందరో వున్నారు. వాళ్ళందరూ ఆలోచించాలి!

# సుబ్బారావు సిటీబస్సు



కె. జయరామం

**సిటీ బస్సులో నుంచి జనాన్ని తోసుకొంటూ క్రిందకుదిగాడు సుబ్బారావు**

అతన్ని దాటి ముందుకు వెళ్ళింది బస్సు. సుబ్బారావు రెండడుగులు వేశాడో లేదో ఉలిక్కిపడ్డాడు. అయ్యో—అప్రయత్నంగా అనుకొన్నాడు. కొంప మునిగింది అనుకొంటూ ఆత్రుతగా తలెత్తి చూశాడు. ఇంకా ఆ సిటీ బస్సు అల్లంత దూరంలోనే వుంది. అమాంతంగా పరుగుతీశాడు సుబ్బారావు. ఏమిటీయన ఇప్పుడే బస్సు దిగాడు మరల పరిగెత్తున్నాడేమిటి- అతనితోపాటు దిగిన జనం విస్తుపోయారు. సుబ్బారావు ఇదేమీ పట్టించుకోకుండా ఎలాగైతేనేం బస్సును అందుకోగలిగాడు బస్సు నిండుగా ఉంది. డోర్ దగ్గరకూడా జనం ఉన్నారు సుబ్బారావు కష్టపడి డోర్ అంది పుచ్చుకొన్నాడు ఖాళీలేదు. "ఎక్కకయ్యా వెనుక నాలుగవ నెంబరు బస్సొస్తుంది దిగవయ్యా దిగు-" పైనుంచి అరిచాడు కండక్టర్ ఇవేమీ పట్టించుకొనే స్థితిలోలేడు సుబ్బారావు. ఇవన్నీ పట్టించుకొంటే ఇంకేమైనా ఉందా. ఆలస్యం చెయ్యకూడదు ఆలస్యంచేస్తే ప్రమాదం తను లోనికెళ్ళాలి. ఆఖరికి ఫుట్‌పాత్ ఎక్కేశాడు సుబ్బారావు "ఇంకెక్కడికెళతావయ్యా లోపల ఖాళీ లేకేకదా మేము ఇక్కడ తగలడ్డాము-" విసుక్కున్నాడో ప్రయాణీకుడు. ప్లీజ్ "ఒక్కసారి లోనికెళ్ళనివ్వండి" అంటూ తోసుకు వచ్చేస్తున్న సుబ్బారావుని చూసి ప్రయాణీకులు ఆశ్చర్యపోయారు. సుబ్బారావు ఇంకేమీ గమనించటంలేదు. అతని కర్తవ్యం ఒక్కటే ఇందాక తను కూర్చున్న చోటికి చేరుకోవాలి ఏమాత్రం ఆలస్యం చెయ్యకూడదు. ఆలస్యమైతే అంతే మరి—అనుకొన్నాడు సుబ్బారావు. మొహం నిండా చమట పట్టేసింది. ప్లీజ్ కాస్త దారి ఇవ్వండి. ఇంకెక్కడికొస్తా